వృదయం

బుధవారం, నవంబర్ 12, 2025

# విద్యుత్ వినియోగదారులు ఫోరమ్ ను ఉపయోగించుకోండి

**-24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా మా లక్ష్యం...**
**-ఎల్లవేళలా మా సిబ్బంది ప్రజా సేవలో ఉంటారు...**
**-నిజామాబాద్ సిజిఆర్ఎఫ్**
**- 2 చైర్ పర్సన్ ఎరుకల నారాయణ**




ధర్మపురి నవంబర్11(వృదయం విలేకరి): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ వినియోగదారులు వారి ఉన్న సమస్యల పరిష్కారానికై ఫోరమ్ ను ఉపయోగించుకొని పిర్యాదులు చేయవచ్చునని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక -2 నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు మంగళ వారం జగిత్యాల జిల్లా నేరేళ్ల సబ్ స్టేషన్ లో ఎఈ పూరెల్ల రాజశేఖర్ అధ్యక్షతన ధర్మపురి సబ్ డివిజన్ పరిధి విద్యుత్ వినియోగదారుల తో సదస్సు ఏర్పాటు చేశారు ఇట్టి సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజ రైన ఫోరమ్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరి ష్కార ఫోరమ్ నిజామాబాద్ కేంద్రంగా ఎనిమిది జిల్లాలకు పని చేయడం జరుగుతోందన్నారు నిజామాబాద్ కామారెడ్డి సిరిసిల్ల జగిత్యాల మంచిర్యాల కోము రంభీం ఆసిఫాబాద్ నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రతి విద్యుత్ వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కి పిర్యాదు చేయవచ్చునని వివరించారు ప్రజలకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ ఫోరమ్ పని చేయ డం జరుగుతోందన్నారు విద్యుత్ శాఖ సిబ్బంది కూడా నిరంతరా యంగా సేవలందించేందుకు ప్రజ లకు రైతులకు అందుబాటులో ఉంటున్నారని వివరించారు ఎలాం టి సమస్య ఉన్నా నేరుగా ఒక ఫోన్ కాల్ ద్వారా పరిష్కరించు కునే మార్గం ఉందన్నారు విద్యుత్ అధికారులు విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు కొత్త ట్రాన్స్ ఫారంల ఏర్పాటు వి ద్యుత్ లైన్ ల ఏర్పాటు నూతన కనెక్షన్ లు వ్యవసాయ మోటార్ల కనెక్షన్ లు ఇతరత్రా సేవలన్నీ ఆన్ లైన్ లో నమోదు చేయడం జరు గుతుందన్నారు ప్రతి పని ఆన్ లైన్ లో నమోదు అయిన తర్వాతనే ప్రక్రియ మొదలు అవుతుందన్నా రు రైతులు విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు మీ ప్రాంతంలో విద్యుత్ పరంగా ఎలాంటి సమస్య ఉన్నా మా దృష్టికి మా అధికారుల దృష్టికి తేగానే అట్టి సమస్య పరిష్కారా నికి కృషి చేస్తామన్నారు సదస్సుకు హాజరైన విద్యుత్ వినియోగదారు లను సమస్యలు అడిగి తెలుసు కున్నారు కొందరు సమస్యలపై పిర్యాదులు చేయగా వెంటనే వాటి పరిష్కారానికి సంబంధిత అధికా రులను ఆదేశించారు వినియోగ దారుల్లో నెలకొని ఉన్న అనుమా నాలను నివృత్తి పరిచారు ముఖా ముఖిగా మాట్లాడి ఎలాంటి సమ స్యలను ఎలా పరిష్కరించుకో వాలో తెలియజేశారు నేరేళ్ల సబ్ స్టేషన్ ఆవరణలో ఎఈ పూరెల్ల రాజ శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సు కు జగిత్యాల ఎస్ఈ బి సుదర్శనం సీనియర్ అకౌంట్ ఆఫీసర్ ఎసావ తిరుపతి ఫోరమ్ ఫోర్త్ మెంబర్ మర్రిపెల్లి రాజా గౌడ్ ఎడిఈ సింధూర శర్మ నేరేళ్ల,ధర్మపురి,వెల్గటూర్,రాజారాంపల్లి ఎఈ లు పూరెల్ల రాజశేఖర్,రవినాయక్, శ్రీనివాస్, సమ్మయ్య,సబ్ ఇంజనీర్లు రాజా గోపాల్,దయాకర్ హరీష్,మల్లేశం,సాయికుమార్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మౌళి లైన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,శంకర్ లైన్ మ్యాన్ లు మూర్తి రాజు ఏఎల్ఎం లు రాజేష్,ప్రశాంత్, గిరీష్,గంగాధర్,రమేష్,అనిల్, రాజ్ కుమార్,అభిలాష్ తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు చుక్క గంగారెడ్డి లతో పాటు ధర్మపురి సబ్ డివిజన్ లోని పలు ప్రాంతాల నుండి విద్యుత్ వినియోగదారులు రైతులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

**-యువకుడు మృతి...**



కోరుట్ల నవంబర్ 11 (వృదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామ శివారులో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన ఘటనలో పోసానిపేట గ్రామానికి చెందిన జవిడి రఘుపతి రెడ్డి (35) అనే యువకుడు తాండ్రియాల గ్రామంలో గల ఓ పెట్రోల్ బంకులో పెట్రోల్ ఫీల్ చేసుకుని పోసానిపేట గ్రామం వైపునకు వస్తుండగా అదే సమయంలో కోరుట్ల వైపు నుండి అతివేగంగా వస్తున్న లారీ గుజరాత్ నుండి విజయవాడ వెళుతున్న క్రమంలో బైక్ను ఢీకొట్టింది ఈ ప్రమాదంలో జవిడి రఘుపతి రెడ్డి అనే యువకుడు స్పాట్లోనే మృతి చెందాడు మృతునికి భార్య కొడుకు కుమారులు ఉన్నారు. మృతునిది చిన్న వయసు కావడంతో పరిసర ప్రాంతాలు బంధువుల రోదనులతో మిన్నంటాయి ప్రమాద స్థలానికి చేరుకున్న సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# విద్యనే దేశాభివృద్ధికి మూలం

**-జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు**
**-జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత**





జగిత్యాల నవంబర్ 11 (వృదయం ప్రతినిధి) విద్య ద్వారానే జ్ఞానం లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని 11 సంవత్సరాల పాటు విద్యా శాఖ మంత్రిగా పని చేశారని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కుల మత బేధాలు లేకుండా పని చేశారన్నారు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని అదనపు కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారన్నారు వ్యక్తి గతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారన్నారు మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి చిత్రూ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ బాంబు పేలల్లో మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



కోరుట్ల నవంబర్ 11 (వృదయం ప్రతినిధి) దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం ఎర్రకోట సమీపాన దేశద్రోహులు జరిపిన కారు బాంబు పేలుళ్లలో మృతి చెందిన బాధితులకు సంతాపంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుళ్లలో పలువురు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన దేశద్రోహులను కఠినంగా శిక్షించాలని ఇట్టి గాతుకంలో పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన శిక్ష పడేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య నాయకులు ఎంబేరి నాగభూషణం ఆడెపు మధు చిట్మెల్లి రంజిత్ గుప్తా కటుకం దివాకర్ వాసీద్ తెడ్డు విజయ్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు



కుత్బుల్లాపూర్, నవంబర్ 11,(వృదయం ప్రతినిధి),మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16/11/2025, ఆదివారం రోజున కాసాని కబడ్డీ అకాడమీ బాచుపల్లి లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అంతర్ మండలలా జూనియర్ స్థాయి బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చంద్రహాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వాసులై ఉండాలి. ఆసక్తిగల అభ్యర్థులు ఆధార్ కార్డు, 10వ తరగతి మెమోతో ఉదయం 9.00గం.లకు అకాడమీకి రావాలని, ఎంపికైన కబడ్డీ జట్లు డిసెంబర్ 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని ఈ అవకాశం జిల్లా క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి కోరారు. వివరాలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చంద్రహాస్ 9908205333, అకాడమీ మేనేజర్ షకీల్ సయ్యద్ 7396749998, కోచ్ అంజి 9912543283, ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

# క్లాస్ మెంట్ కుటుంబాని పరామర్శ 12,వేలు ఆర్థిక సహాయం



ఖానాపురం, నవంబర్ 11 (వృదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని నేతాజీ గురుకుల విద్యాలయం లో 2008 - 2009 సంవత్సరం పదవ తరగతి క్లాస్మేట్ నాగెల్లి అనిల్ తండ్రి నాగెల్లి పుల్లయ్య ఇటీవలే మృతిచెందగా క్లాస్మేట్ కుటుంబాన్ని తోటి క్లాస్మెంట్లు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి 12,వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్స్ బానోత్ చిరంజీవి,శాఖమూరి వీరప్రసాద్, రైమ్ పాషా, యుగేందర్, లింగమూర్తి, మధు, సునీల్, గణేష్.చంద్రకాంత్, పూర్ణాచారి, నరేష్, ప్రశాంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ



ఖానాపురం, నవంబర్ 11 (వృదయం ప్రతినిధి):మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సుతారి మేస్త్రి నాగెల్లి పుల్లయ్య ఇటీవలే మృతి చెందగా మృతిని కుటుంబాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు గుగులోతు లక్ష్మణ్ నాయక్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిద కుమార్, బోడ పూలునాయక్, గంగాపురం రాజు, వడ్డే రాజశేఖర్, ముద్దంగుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ౨౦ వేల చెక్కు పంపిణీ.



ఖానాపురం, నవంబర్ 11 (వృదయం ప్రతినిధి):మండలంలోని నాజీతండాకు చెందిన భూక్యా సేవ్యా అనారోగ్యానికి గురై కోలుకొని తిరిగి ఇంటికి వచ్చిన వ్యక్తి కుటుంబానికి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో సీఎం నిధి నుంచి మంజూరైన 90వేల రూపాయల విలువ గల చెక్కును నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మండవ ప్రసాదరావు, మండలం మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోత్ జగన్, నాయకులు సాంబయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# గోలీలతో గోల్మాల్ పై విచారణ



వరంగల్, నవంబర్ 11 (వృదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి సాంబశివరావు ఆదేశం సారంగా ఒక ప్రైవేట్ క్లినిక్ లో గర్భిణీ స్త్రీలకు ఆశాస్త్రీయంగా పరీక్షలు చికిత్సలు అందిస్తున్నారని పత్రికలో వచ్చిన గోలీలతో గోల్మాల్ అనే శీర్షిక సంబంధించి నేడు ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ నేతృత్వంలో సిబ్బందితో కలిసి ఇంటలిజెన్స్ ఎస్సై ఆధ్వర్యంలో ప్రైమరీ ఎంక్వయిరీ నిర్వహించారు. దీనికి సంబంధించిన ఆయుష్ డిపార్ట్మెంట్ ఆర్ డి డి అభిప్రాయం తెలుసుకోవడానికి కొంత సమయం అవసరం ఉన్నందున పూర్తి నివేదిక అధికారులకు త్వరలో అందిస్తామని తెలిపినారు తెలంగాణ ప్రభుత్వ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం లేని ప్రైవేట్ దవఖానలు నడపరాదని, అలోపతి వైద్యులు వారికి సంబంధించిన వైద్యం అందించాలని ఆయుష్ డిపార్ట్మెంట్ వైద్యులు వారికి సంబంధించిన వైద్యము అందించాలని దీనికి విరుద్ధముగా ఎవరు ప్రజలకు చికిత్సలు అందించి ఇబ్బందులకు గురి చేస్తే వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ఇంటెలిజెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్ డి కంప్యూటర్ నాగరాజు, పిహెచ్ఎన్ మనోజ పాల్గొన్నారు.

# మైనారిటీ పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు




ధర్మపురి నవంబర్ 11(వృదయం విలేకరి):జాతీయ విద్యా దినోత్సవ పురస్కరించుకుని ?భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా 2025 నవంబర్ 11న టీజీఎంఆర్ఎస్ ధర్మపురి బాలికలు -1 పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా మంత్రి సతీమణి,ప్రొఫె సర్ కాంతా కుమారి,సీఐ రాం నరసింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్,ఎంఈఓ యస్.సీతాలక్ష్మి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఫీయుద్దీన్,ముఫ్తీ జుబైర్ సాహెబ్,దారుల్ ఖైర్ అధ్యక్షుడు జహంగీర్ సాహెబ్, జామా మసీదు ఇమామ్ అజీము ల్లా బైగ్,నాయబ్ సర్దార్ కుతు బుద్దీన్ పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించా రు.?అనంతరం విద్యా ర్థులు చేసిన ?సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా కాంతా కుమారి మాట్లాడుతూ విద్యార్థులు విద్య ను గౌరవించాలని,జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరో హించడానికి విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యా ర్థులకు బహుమతి ప్రధానం చేశారు.?అనంతరం అతిథులు, తల్లి దండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ భోజనం ఏర్పాటు చేశారు.

# బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయండి.



భూపాలపల్లి ,నవంబర్ 11 (వృదయం ప్రతినిధి): 42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నవంబర్ 15న జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు మరియు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, కేంద్రంలో రిజర్వేషన్లు 1993 నుంచి అమలు కాగా, రాష్ట్రంలో 1972 నుంచి అమలు కావడంతో లక్షలాది బీసీ యువత ఉద్యోగాలు ,విద్యా అవకాశాలు కోల్పోయారు, ఆర్థికంగా వ్యాపార రంగంలో కూడా బీసీల ఉనికి లేనట్లుగానే ఉంది. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం" మా వాటా మాకు కావాలి - మా అధికారం మాకు కావాలి" అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. హిస్సా ,ఇజ్జత్, హుకుమత్ కొరకు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద రమేష్,నయిబ్రహణ జిల్లా నాయకులు నిరంజన్,పద్మశాలి మండల నాయకులు నర్సయ్య,గౌడ సంఘ నాయకులు తిరుపతిగౌడ్, ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండారి కుమార్ ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీక్రిష్ణ, మండల రజక సంఘం నాయకులు క్యాతరాజు రమేష్, బీసీ సంఘం నాయకులు అశోక్ యాదవ్ ,లింగంచరి,సతీష్ యాదవ్,రవీందర్ పద్మశాలి,రాజేందర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

**భద్రత చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు**
**పోలీసు జగిలాలు బాంబ్ డిస్పోజల్ టీం తో ప్రత్యేక తనిఖీలు.**



జగిత్యాల నవంబర్ 11 (వృదయం ప్రతినిధి) దేశ వ్యాప్తంగా కేంద్ర హోం శాఖ హై అలర్ట్ ప్రకటించిన నేపద్యంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు రైల్వే స్టేషన్ బస్ స్టేషన్ లు జన సమూహం ఎక్కువగా ఉండే పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్ పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు ఇట్టి తనిఖీలో భాగంగా అనుమానాస్పద వస్తువులు ప్యాకేజీలు సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ లు నిర్వహించారు ఈసందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మట్లాడుతూ ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయన్నారు హై అలర్ట్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు అనుమానాస్పద వ్యక్తులు వస్తువులు లేదా వాహనాలు కనిపించిన సందర్భంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా 100 నెంబర్ కి కు సమాచారం అందించాలని సూచించారు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణలో తగిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ తెలిపారు

# ఢిల్లీ బాంబు పేలుళ్ల మృతులకు శ్రద్ధాంజలి

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల నవంబర్ 11 (వృదయం ప్రతినిధి) దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం దేశద్రోహులు జరిపిన కారు బాంబు పేలళ్ళలో మృతి చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు శ్రద్ధాంజలి ఘటించారు స్థానిక పత్రిక విలేకరులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడుతూ సోమవారం దేశ రాజధాని ఢిల్లీలోని చాందిని చౌక్ ప్రాంతంలో జరిగిన పేలుళ్లలో పలువురు మృతి చెందడం తనకు దిగ్భ్రాంతి కలిగించిందని ఈ దుర్మార్గానికి పాల్పడిన దేశద్రోహులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు

# విజయవంతంగా యూనిటీ 150 ర్యాలీ

**-ర్యాలీని జెండా ఊపి ప్రారంభం...**
**-నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**




జగిత్యాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) ఉక్కు మనిషికి ఘన నివాళి కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ కు చెందిన మై భారత్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మినీ స్టేడియంలో యూనిటీ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉందని తెలిపారు మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపు నిచ్చారు సర్దార్ పటేల్ స్ఫూర్తి తోనే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతదేశాన్నీ ఐక్యం చేసిందని తెలిపారు ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ స్వామి వివేకానంద మినీ స్టేడియం ప్రాంగణంలో పాదయాత్రను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు ఇట్టి పాదయాత్ర ఒగ్గుడోలు కళాకారులతో పాటు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బ్యాండ్ తో ప్రారంభమై జగిత్యాల న్యూ బస్ స్టేషన్ సర్కిల్ నుండి స్వామి వివేకానంద స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది పాదయాత్రలో విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలను చేస్తూ ప్ల కార్డ్స్ ప్రదర్శిస్తూ పాదయాత్రలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ ఆర్డీవో మధుసూదన్ డి వై ఎస్ ఓ జి రవికుమార్ ఎస్ కే ఎన్ ఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ అశోక్ సర్దార్ ఏ150 జగిత్యాల పాదయాత్ర ప్రోగ్రాం కన్వీనర్ పి శ్రీనివాస్ మేరా యువ భారత్ జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం.%శ్రీ% వెంకట రాంబాబు మై భారత్ ప్రోగ్రాం అధికారి బి రవీందర్ ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ వివిధ కళాశాలల అధ్యాపకులు అధికారులు ఎన్సీసీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు యువజన సంఘాల ప్రతినిధులు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు దాదాపు 800 మంది పాదయాత్రలో పాల్గొన్నారు

# దీపోత్సవ కార్యక్రమం



కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా దీపోత్సవ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ శ్రీధర్ శర్మ ల వైదిక నిర్వహణలో వైభవోపేతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజీ రాజయ్య అన్నం హరీష్ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపు



కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు దేవాలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఏం రాజ మొగిలి భక్తుల సమక్షంలో హుండీలను విప్పి లెక్కించగా 71 వేల 241 రూపాయల నగదు వచ్చినట్లు దేవదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజ మొగిలి ఆలయ ఈవో ఎం విక్రమ్ లు తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజ మొగిలి ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజయ్య అన్నం హరీష్ జూనియర్ అసిస్టెంట్ ఆర్ గంగాధర్ భక్తులు రాములు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్లో దిశా సమావేశం...



జగిత్యాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దిశా సమావేశం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో మంగళవారం నిర్వహించారు ఇట్టి సమావేశానికి దిశా కమిటీ చైర్మన్ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేసి జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రావు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు యు ఐ డి ఎఫ్ దాన్యం కొనుగోలు అమృత్ 2.0 పీఎం సూర్య ఘర్ ముద్ర లోన్ శ్రీనిధి పీఎం విశ్వకర్మ పీఎంఈజిపి పీఎం ఎఫ్ఎంఎఫ్ నేషనల్ హెల్త్ మిషన్ గ్రామీణ సడక్ యోజన ఎన్ఎల్ఎం ఎన్ ఎఫ్ బి ఎస్ పలు కేంద్ర పథకాలపై దిశా కమిటీ సభ్యులు ఏ బిఖ్యా నాయక్ వడ్డేపల్లి శ్రీనివాస్ పాత రమేష్ ఎర్ర లక్ష్మి లతో కలిసి సమీక్షించారు ఈ సమావేశంలో దిశా కమిటీ చైర్మన్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు ఏ పార్టీకి చెందిన వారైనా ఎవరైనా జిల్లా అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వవచ్చునని ఎంపీ అరవింద్ తెలిపారు మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులు అన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ జగిత్యాలకు నవోదయ గురుకుల పాఠశాల మంజూరుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కొరకై ఎంపీ ధర్మపురి అరవింద్ ను పలుమార్లు కలిసి అనేక అభివృద్ధి పనుల కొరకు చర్చించడం జరిగిందని తెలిపారు ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఆస్పత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేస్తున్నామని అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందులు ఇండెంట్ తనకు సమర్పించాలని నిధులు సమకూరుస్తానని వెల్లడించారు ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు లక్ష్యాన్ని మించి సాధించామని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ దిశా కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే కమిటీ సభ్యులు తెలిపిన కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరైన అభివృద్ధి పనులు జిల్లా అధికారులందరూ సమన్వయంతో సకాలంలో పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు దిశా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు విద్యా వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులకు ఉందని తెలిపారు యు ఐ డి ఎఫ్ జిల్లాలో ఐదు మున్సిపల్ పరిధిలో గల పలు అభివృద్ధి పనుల సమస్యలపై అధికారులతో సమీక్షించారు ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు వరి ధాన్యం కొనుగోళ్లు జిల్లాలో ఖరీఫ్ పంట అధికంగా పండిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తగిన వస్తువులు కల్పించాలని తెలిపారు అదే విధంగా అవసరమైన చోట నూతన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు అమృత్ 2.0 జిల్లాలో అమృత్ 2.0 ఎంపికైన ఐదు మున్సిపల్ పరిధిలో గల నీటి వసతులపై సమావేశంలో కమిటీ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానం తెలిపారు ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు పిఎం సూర్య ఘర్ సోలార్ పథకం ద్వారా జిల్లాలో 174 మంది ఒక కోటి 33 లక్షల 44 వేల రూపాయల లబ్ధి జిల్లాలో 23 గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు ముద్ర లోన్ జగిత్యాల జిల్లాలో 285 కోట్ల రూపాయలు మంజూరై 34,249 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందాలని తెలిపారు 50 వేల రూపాయల నుండి 20 లక్షల రూపాయల వరకు జామీను లేకుండా లోన్లు అందజేయబడుతున్నాయని తెలిపారు బ్యాంకులు అర్హత ప్రాజెక్టు సాధ్యసాధ్యతను పరిశీలించి హాసిల్ ఫ్రీ విధానంలో మంజూరు చేస్తున్నారు కొన్ని కేసుల్లో సిబిల్ స్కోర్ తక్కువగా ఉండడం వల్ల తిరస్కరణలు జరుగుతున్నాయని తెలిపారు పీఎం విశ్వకర్మ పీఎం విశ్వకర్మ యోజనలో లోన్ మంజూరులో సహకారం లేని అంశాన్ని గమనించామని తెలిపారు అన్ని బ్యాంకులకు అర్హులైన కస్టమర్లకు త్వరితగతిన లోన్లు మంజూరు చేయాలని సూచించారు కస్టమర్ నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరిన్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు ఏదైనా శాఖల స్థాయిలో ఆలస్యం జరిగితే శాఖాధిపదులతో వ్యక్తిగతంగా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు నేషనల్ హెల్త్ మిషన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎనిమిది ప్రాథమిక కేంద్రాలు 16 ఆయుష్మాన్ భారత్ కింద మూడు లక్షల 48 వేల 605 తో 105 శాతం టార్గెట్ సాధించామని తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు పీఎం గ్రామీణ్ సడక్ యోజన 12 రోడ్డులు ఐదు బ్రిడ్జిలకు సంబంధించిన పనులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ 157 దరఖాస్తులకు కాను 42 రుణాలు అందించగా మిగతావి పరిశీలనలో ఉన్నవి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ 191 మంది దరఖాస్తులు రాగా 167 మంది లబ్ధిదారులకు 26 లక్షల అరవై వేల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు పీఎం మత్స్య సంపద యోజన ఈ పథకానికి 45 దరఖాస్తులు రాగా పరిశీలనలో ఉన్నవని తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లతా రాజా గౌడ్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ జిల్లా స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**-ఎంపీ ధర్మపురి అరవింద్ కు వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే సంజయ్**




జగిత్యాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల కలెక్టరేట్ మంగళవారం జరిగిన ఓ సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు జగిత్యాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ వినతిపత్రాన్ని అందజేశారు జాతీయ రహదారి 563 జగిత్యాల గ్రామీణ మండలంలోని అంతర్గాం గ్రామం గుండా వెళుతుంది ఎస్సారెస్పీ కాలువ కూడా ఈ రహదారికి సమీపంలోనే ఉంది సాధారణంగా ఈ రహదారి జిల్లా ప్రధాన కార్యాలయానికి వచ్చి వెళ్ళే వాహనాలతో చాలా రద్దీగా ఉంటుంది ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి ఈ రద్దీగా ఉండే రహదారిపై ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి దిగువ నుండి అండర్ పాస్ తో ఫ్లైఓవర్ నిర్మించడం కోసం కృషి చేయాలని కోరారు జాతీయ రహదారి 563 జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామం గుండా వెళుతుంది ఎస్సారెస్పీ కాలువ కూడా ఈ రహదారికి సమీపంలోనే ఉంది ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి ఈ రద్దీగా ఉండే రహదారిపై ప్రమాదాలను నివారించడానికి దిగువ నుండి అండర్ పాస్ తో ఫ్లైఓవర్ నిర్మించడం తప్పనిసరి అని కోరారు జగిత్యాల మండలంలోని అనంతారం గ్రామంలో ఎన్హెచ్-63 లో ఒక లో లెవల్ వంతెన ఉంది ఇది ప్రతి వర్షాకాలంలో మునిగిపోతుంది అందువల్ల రోజుల తరబడి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తుంది కాబట్టి ఎన్హెచ్ - 63 లోని అనంతారం గ్రామంలో హై లెవల్ వంతెనను చేపట్టాలని అభ్యర్థించారు ఆర్టికల్ 275 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపబడ్డాయని కోరారు ఎన్ హెచ్-61 లో జగిత్యాల నుండి నిర్మల్ కు ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉంది కానీ జగిత్యాల చలిగల్ నుండి సింగరావుపేట ఇటిక్యాల వద్ద ఉన్న లో లెవల్ వంతెనల కారణంగా వర్షాకాలంలో ట్రాఫిక్ ఎల్లప్పుడూ అంతరాయం కలిగిస్తుంది అందువల్ల పైన పేర్కొన్న (3) గ్రామాల వద్ద హై లెవల్ వంతెనల కోసం నిధులు కేటాయించాలని కోరారు జగన్నాథపూర్ గోదావరి నది ఒడ్డున గ్రామం 100శాతం గిరిజన గ్రామం గ్రామ ప్రజలు తమ ప్రతి అవసరం ఆవశ్యకత కోసం మండల ప్రధాన కార్యాలయమైన రాయికల్ చేరుకోవడానికి దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. మండల ప్రధాన కార్యాలయానికి చేరుకోవడానికి వారికి సౌకర్యాన్ని కల్పించడానికి బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వెళ్లే రహదారిలో 16.20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో హైలెవల్ వంతెనను ప్రతిపాదించారు ఈ వంతెన గ్రామస్తులకు బోర్నపల్లి ద్వారా రాయికల్ కేంద్రానికి ప్రత్యక్ష రవాణా సౌకర్యాన్ని అందిస్తుంది ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని అందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు

## ఎంపీ అరవింద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గోపాల్ రెడ్డి



కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పర్యటనలో భాగంగా విచ్చేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్

# జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించాలి

**-ఎంపీ ని కోరిన టీయూడబ్ల్యూజే నాయకులు**



జగిత్యాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు వినతి పత్రం అందజేశారు మంగళవారం జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన దిశ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ ని కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు బెజ్జంకి సంపూర్ణ చారి లు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్న జర్నలిస్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సౌకర్యాలు కల్పించాయన్నారు ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో రాయితీతో కూడిన ప్రయాణానికి జర్నలిస్టులకు బస్సు పాసులు అందజేస్తుందన్నారు గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వే పాసులను అందజేసేదని వాటిని గత 3 సంవత్సరాల క్రితం రద్దు చేశారన్నారు వివిధ కారణాలతో రద్దు చేసిన జర్నలిస్టు రైల్వే పాసులను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని ఎంపీ ని కోరారు సానుకూలంగా స్పందించిన ఎంపీ ధర్మపురి అరవింద్ రైల్వే పాసుల పునరుద్ధరణ విషయం రైల్వే మంత్రి రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు ఎంపీ ని కలిసిన వారిలో జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ హైదర్ అలీ కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ సీనియర్ జర్నలిస్టులు రాజేందర్ రెడ్డి ఆనంద్ వంశీకృష్ణ చింత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణ ప్రాశనకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ

**-స్వర్ణప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు..**
**-స్వర్ణప్రాశన పిల్లలకు అమృతంలా పనిచేస్తుంది...**
**-డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్**





కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లోనే కాకుండా ఇప్పుడు జగిత్యాలలో కూడా స్వర్ణప్రాశన సెంటర్ ను ప్రారంభించినట్లు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ తెలిపారు స్వర్ణప్రాశన శిబిరాన్ని ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటారు ఈ స్వర్ణప్రాశన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు ఉపయోగించవచ్చునని తెలిపారు స్వర్ణప్రాశన వల్ల మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్తువతను పెంచుతుంది రోగ నిరోధక శక్తి పెరుగుదలను పెంచుతోందని శరీర కణజాలాలను పునరుజింప చేస్తుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుందని వెచ్చదనం జీర్ణక్రియ ఆకలి ప్రోత్సహిస్తుందని ఇట్టి స్వర్ణప్రాశన శిబిరాన్ని మంగళవారం నిర్వహించగా కోరుట్ల పట్టణ పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది చిన్నారులు విచ్చేసి ఇట్టి స్వర్ణప్రాశన శిబిరాన్ని వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు తరచూ వచ్చే దగ్గు జలుబు బారిన పడటం జీర్ణక్రియ అస్వస్థతలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణప్రాశన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన చుక్కలను ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున స్వర్ణప్రాశన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలియజేశారు స్వర్ణ ప్రాశన వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని గతంలో పూర్వీకులు దీనిని ఉపయోగించే వాళ్ళని ప్రస్తుతం డాక్టర్ ప్రభాకర్ ఆదేశాల మేరకు మళ్ళీ ఇట్టి స్వర్ణ ప్రాశన కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణంలో చేపట్టి చిన్నారులను ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున కోరుట్ల జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకోవాలని మీ యొక్క పిల్లలకు తరచూ వచ్చే దగ్గు జలుబు లాంటి వాటి నుండి ఉపశయనం పొందడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు స్వర్ణప్రాశన చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందిస్తారని ఆశిస్తున్నట్లు డాక్టర్ గంప లక్ష్మీ నరేష్ లు తెలిపారు

## నటుడు ధర్మేంద్ర మృతి వార్తలపై హేమా మాలిని తీవ్ర ఆగ్రహం!

న్యూ ఢిల్లీ ,నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): బీప్రముఖ బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మృతి చెందారంటూ మంగళవారం ఉదయం మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను ఖండించింది ధర్మేంద్ర భార్య నటి హేమ మాలిని. ధర్మేంద్ర చికిత్సకు స్పందిస్తూ కోలుకుంటున్న సమయంలో ఆయన మరణించారంటూ వచ్చిన పుకార్లపై ఆమె తన ఆవేదనను వ్యక్తం చేసింది. ధర్మేంద్ర మృతి చెందారంటూ వస్తున్న వార్తలపై హేమా మాలిని స్పందిస్తూ.. ప్రస్తుతం జరుగుతున్నది క్షమించరానిది! చికిత్సకు స్పందించి, కోలుకుంటున్న వ్యక్తి గురించి బాధ్యత కలిగిన ఛానెల్‌లు తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేయగలవు? ఇది అత్యంత అగౌరవంగా, బాధ్యతారాహిత్యంగా ఉంది. దయచేసి మా కుటుంబానికి ప్రైవసీతో పాటు అవసరానికి తగిన గౌరవం ఇవ్వండి అని హేమమాలిని రాసుకోచ్చింది. ప్రస్తుతం ధర్మేంద్ర ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా.. ధర్మేంద్ర ఆరోగ్యంపై ఇప్పటికే అతడి కూతురు నటి ఈషా డియోల్ సోషల్ మీడియా వేదికగా క్లారిటీనిచ్చింది.